

3లో

అధికారులను బురిడీ కొట్టించిన కాంట్రాక్టర్
- టెక్స్‌టైల్ పార్క్ పేరుతో ఘరానా మోసం

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 304 ఆదివారం 1 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -7 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే





- ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ
- రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?
- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):** సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

మిగతా 2లో.

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం




- ఒకటి రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు
- డిసెంబర్ 2న బాధ్యతల స్వీకరణ
- 3తో ముగియనున్న ప్రస్తుత చైర్మన్ మహేందర్ రెడ్డి పదవీ కాలం
- స్పెషల్ సీఎస్‌గా వెంకటేశంకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు

2లో.

## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

**బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు**
**ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్**
**కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు ?**
**: మాజీ మంత్రి హరీశ్‌రావు**



హైదరాబాద్,నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు.

మిగతా 2లో.

## కేజ్రీవాల్ పై దాడి

- పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా ద్రవంతో దాడి
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



2లో.

## తెలంగాణపైనా ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్..

హైదరాబాద్ నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):
తమిళనాడును వణికిస్తున్న ఫెంగల్ తుఫాను తెలంగాణ రాష్ట్రం పైనా ప్రభావం చూపనుంది. ఇప్పటికే పొరుగు రాష్ట్రం ఏపీలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్‌తో వర్షాలు కురవనున్నాయి.ఈ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది.ఆది, సోమ వారాల్లో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉంది.



ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఫెంగల్ ఎఫెక్టుతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు- వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



2లో.

## అవినీతి అనకొండ

ఏఈఈ అక్రమాస్తులు
రూ.150 కోట్లకు పైగా గుర్తించిన ఏసీబీ
నార్సింగి పీఎస్ పరిధిలోని
నిఖేశ్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు




## తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు
వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

2లో.

# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే




(మొదటి పేజీ తరువాయి)

నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు. వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందిరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నదు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.

## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేజ్రీవాల్ పై దాడి

**● పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా ద్రవంతో దాడి**

**● నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

దిల్లీ నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):
దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

# తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

హైదరాబాద్,నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు.ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివరాలు బయటకి వెళ్లకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాల నమోదు 70% పైగా పూర్తి అయింది. మరో 3 రోజుల్లో సర్వే ఎంట్రీ పూర్తి చేయనున్నారు.

# టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్,నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్నొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లీష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

# నేటి నుంచి ట్రాయ్ కొత్త రూల్స్ అమలు




హైదరాబాద్,నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):
ప్రతి నెల ప్రారంభంలో ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంది. అవి ధరలు పెంపు లేదా తగ్గింపు అవ్వచ్చు. ఏదైనా నిభంధనలు, పాలసీలు, రూల్స్ మార్పులు ఇలా ఏదైనా అవ్వచ్చు. కానీ కీలక మార్పులు మాత్రం పక్కాగా ఉంటాయి. ఈ ఏడాది ఆఖరి నెలలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. కొన్ని అంశాలకు సంబంధించిన నిర్ణయాలను కొత్త నెల ప్రారంభం రోజునే అమలులోకే వస్తాయి. అయితే వచ్చే నెల కోసం పలు ఆర్థిక అంశాలపై కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి.దేశీయ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ డిసెంబర్ 1 నుంచి కొత్త రూల్స్ తీసుకొస్తోంది. అదే 'ట్రేసబిలిటీ రూల్' దీని ద్వారా ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ వంటి వాటిని అరికట్టేందుకు కమర్షియల్ మెసేజ్‌లను గుర్తించేందుకు కొత్త ఓటీపీ ట్రేసబిలిటీ రూల్‌లు తీసుకొస్తోంది. ఇకపై ఏపీకే ఫైల్స్ , మోసపూరిత మెసేజ్‌లు రాకుండా టెలికాం సంస్థలు వాటిని నిరోధిస్తాయి. అయితే, ఈ కొత్త రూల్స్ ద్వారా బ్యాంకింగ్ వంటి ముఖ్యమైన లావాదేవీల ఓటీపీలు ఆలస్యమవుతాయనే ఆందోళన పెరిగింది. కానీ, ట్రాయ్ నిభంధనలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటామని, మీ సేవలు ఆలస్యం కాకుండా చూస్తామని స్పష్టం చేసింది. దీనితో ఫేక్ ఓటీపీలు రాకుండా ప్రజలు మోసపోకుండా ఉండడానికే ఈ కొత్త రూల్ తీసుకొచ్చారు. ఆధార్ అప్‌డేట్ చాయాలంటే రూ. 50 చెల్లించాలి. అది కేవలం గడువు తేదీ దాటితే, ఇటీవల యుఐడీఐ ఆధార్ కార్డులో వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకోమని చెప్పింది. అందుకోసం డిసెంబర్ 14వ తేదీ వరకూ గడువుని ప్రకటించింది. గడువు తేదీ లోపు ఆధార్ కార్డులో పేరు, అడ్రస్, చిరునామా వంటి వివరాలను ఫ్రీగా చేసుకోవచ్చు. కానీ తేదీ దాటితే ఈ ఉచిత అప్‌డేట్ ఆప్షన్ పోతుంది. ఆ తర్వాత ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.50 ఆపైన చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి తొందరగా అప్‌డేట్ చేసుకోమని యుఐడీఐ చెప్తోంది. ప్రతి ఏటా ఒక వ్యక్తి లేదా సంస్థ ఆదాయాన్ని, వ్యయాలను, పన్నులను మూడవ వర్గీకరణలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి. ఈ ప్రక్రియ ద్వారా, ప్రతి వ్యతిరేక ఆదాయాన్ని ప్రకటించడం, పెట్టుబడులు మరియు ఖర్చులను గణించడం, తద్వారా వారి ఆదాయ పన్నును సరిగ్గా చెల్లించడం జరుగుతుంది. ఇది ఒక పన్ను చెల్లింపుదారుని ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ఐటీ రిటర్న్‌ను సరిగ్గా సమయానికి ఫైల్ చేయడం అత్యంత ముఖ్యం, ఎందుకంటే ఆలస్యం అయినా, లేదా తప్పుగా ఫైల్ చేసినా, దానికి జరిమానాలు, పన్ను తిరిగి పొందడంలో ఇబ్బందులు లేదా ఇతర పరిమితులు వచ్చే అవకాశం ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటీఆర్ దాఖలు చేసేందుకు డిసెంబర్ 31 వరకు ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ గడువు ఇచ్చింది. దీనినే బిలేటెడ్ ఐటీ రిటర్న్ అంటారు. పెనాల్టీతో ఫైల్ చేసేందుకు అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత అయితే ఫైల్ చేయడానికి లేదు. ఫైల్ చేయనివారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది.

# మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

**శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..**

**నేటిటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు**

హైదరాబాద్,నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):
హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళ్తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.

# అవినీతి అనకొండ



హైదరాబాద్,నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):
ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఇంటిపై ఎసిబి అధికారులు శనివారం దాడి చేశారు. అతడి ఇంటితో పాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లల్లో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎఈకి సంబంధించిన భారీగా ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం%ౌ% నీటి పారుదల శాఖలో ఏఈగా పనిచేస్తున్న నిఖేష్ కుమార్ కుమ్మాపై కొంత కాలం నుంచి అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్టు ఆరోపణలు రావడంతో ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. శనివారం ఉదయం నుంచి ఏక కాలంలో నిఖేష్ కుమార్ ఇళ్లు, అతడి బంధువులు, సన్నిహితుల ఇళ్లు 30 చోట్ల తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో భాగంగా రూ.17,73,53,500 కోట్ల ఆస్తులు గుర్తించారు ఈ ఆస్తు మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందని ఎసిబి అధికారులు గుర్తించారు.నిఖేష్ కుమార్ గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్‌లో నిబంధనకు విరుద్ధంగా భవనాలు, అపార్ట్‌మెంట్లు కట్టుకునేందుకు అనుమతులు ఇచ్చినట్టు ఏసీబీ గుర్తించింది. ఇదే సమయంలో గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, మణికొండ, రాజేంద్రనగర్ పరిధిలో భారీగా అక్రమాలకు పాల్పడ్డట్లు గుర్తించారు. నికేష్ పేరిట ఐదు ఇళ్లు, ఫామ్ హౌస్‌లు కూడా ఉన్నాయి. 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, ఆరు ప్లాట్లు, రెండు కమర్షియల్ ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. ఫామ్ హౌస్‌ల విలువ రూ.80 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఇదిలా ఉండగా నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. గతంలో లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ నికేష్ ఏసీబీకి దొరికారు. ఓ వ్యక్తికి ఎన్‌ఓసి ఇచ్చేందుకు లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో ఎసిబి అధికారులను ఆశ్రయించడంతో దాడి చేసి పట్టుకున్నారు

# అధికారులను బురిడీ కొట్టించిన కాంట్రాక్టర్




- రాత్రింబవళ్లు వెంచర్లకు మొరం తరలింపు
- కాంట్రాక్టర్ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరిగేషన్ అధికారి
- పర్మిషన్ ఇచ్చింది గోరంత తవ్వకాలు చేసింది కొండంత
- నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోనున్నారా?

## - టెక్స్ టైల్ పార్క్ పేరుతో ఘరానా మోసం

**వరంగల్, నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):** టెక్స్ టైల్ పార్క్ కు మొరం తరలించేందుకు ఓ కాంట్రాక్టర్ వెయ్యి క్విభిక్ మీటర్ల పర్మిషన్ పొందారు. ప్రభుత్వ అభివృద్ధి పేరుతో కాంట్రాక్టర్ ఘరానా మోసానికి తెరలేరు. టెక్స్ టైల్ పార్కు పేరుతో సంగెం మండలం షాపూర్ గ్రామ శివారులోనే ఎస్సారెస్పీ కెనాల్ కట్ట తవ్వి మొరం అధిక సంఖ్యలో తరలించారు. తరలించిన మొరం టెక్స్ టైల్ పార్కుకు కాకుండా నూతనంగా ఏర్పడ్డ వెంచర్లకు మొరం తరలించి, కాంట్రాక్టర్ లక్షల్లో సొమ్ము చేసుకున్నారనే వాదన సంగెం మండలంలో చర్చగా మారింది. రాత్రింబవళ్లు తవ్వకాలు చేయడం వల్ల షాపురం గ్రామానికి చెందినవారు వారిని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇటు అధికారులు అటు పొలిటికల్ ప్రోత్సాహం కలిగి ఉన్న కాంట్రాక్టర్ అడ్డగించేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామస్తులపై కాంట్రాక్టర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసింది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిపై కావడం వల్ల ఈ సమస్య కాస్త ఎమ్మెల్యే దృష్టికి చేరింది. ఆ తర్వాత యధావిధిగా తవ్వకాల నిర్వహణ కాంట్రాక్టర్ కొనసాగిస్తూనే ఉన్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని గ్రామస్తులు, వేగంగా తిరుగుతున్న లారీలను చూసి భయభ్రాంతులకు గురయ్యారు. ఇట్టి విషయమై గ్రామస్తుల ఆరోపణ మేరకు వార్త కథనాలు ప్రచురితం కావడంతో సంబంధిత అధికారి సంఘటన స్థలానికి చేరుకుని కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంఘటన స్థలంలో కాంట్రాక్టర్ కి ఇచ్చిన పర్మిషన్ మించి అధికంగా తవ్వకాలు జరిపారని తక్షణమే తవ్వకాల నిర్వహణ ఆపివేయాలని అధికారి ఆదేశిస్తే, వారి ఆదేశాలను సైతం విడచెవిన పెట్టి కాంట్రాక్టర్ అనుకున్నంత తవ్వకాలు పూర్తి పూర్తిచేసి సొమ్ము చేసుకున్నారు. తవ్వకాలు నిర్వహణ ఆపివేయాలని ఆదేశించినప్పటికీ పట్టించుకోకపోవడంతో సంబంధిత అధికారి అదే సంగెం మండలంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వెళ్లిపోయారు. దర్జాగా అనుకున్నంత వరకు తవ్వకాలు పూర్తి చేసి 25 వందల క్విభిక్ మీటర్ల మేర తవ్వకాలు చేసిన కాంట్రాక్టర్ ప్రస్తుతం చేతులు దులుపుకున్నారు. నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు చేస్తున్న కాంట్రాక్టర్ పై వచ్చిన ఆరోపణల ప్రకారం సంబంధిత అధికారి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో జరిగిన తవ్వకాలపై పర్యవేక్షించిన అధికారి సరైన నివేదికను తయారు చేసి ఉన్నత అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అధికారులను బురిడీ కొట్టించిన కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారా..? వేచి చూడాల్సిందే మరి..

### ప్రమాదానికి దారితీస్తున్న పర్మిషన్లు

ఎస్సారెస్పీ కెనాల్ కాలువపై మొరం తవ్వకాలకు సంబంధిత అధికారులు పర్మిషన్ ఇవ్వడంతో ప్రమాదాలకు దారితీస్తుదని రైతులు ఆరోపిస్తున్నారు. ఏదో గోరంత పర్మిషన్ చేతబట్టుకుని దానిని చూపిస్తూ కొండత తవ్వకాలు చేస్తూ కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఆ తవ్వకాల నిర్వహణ కారణంగా చెట్టు ప్రక్కల దుమ్ము పేరుకుని అటు పంటలు, గుంతలు ఏర్పడి దారులు మొత్తం ప్రమాదకరంగా మారుతున్నాయి. అక్కడక్కడ మెయిన్ కెనాల్ ధ్వంసమైన సందర్భాలు ఉన్నాయంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పర్మిషన్లు ఇచ్చి ప్రమాదాలు తెచ్చి పెడుతున్నారని అభిప్రాయపడుతున్నారు. ఇలా ప్రభుత్వాన్ని, అధికారులను మోసం చేస్తూ పర్మిషన్ పేరుతో అక్రమాలకు పాల్పడిన తవ్వక నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, మరోసారి ఇలాంటి ఘరానా మోసం పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From
Sri B.Seetharam B.E.,
Executive Engineer, I&CADD (FAC).,
Irrigation Division No.2,
Nakkalagutta,
Hanumakonda.

To
1. The Tahasildar, Sangem Mandal.
2. The Assistant Director,Mines and Geology,Warangal.
3. M/s. Karunya Constructions, H.No.1-1-711/1/IV/401,Siddarthanagar,Fathimanagar Kazipet Hanamkonda Cell :9676341641

Letter No. EE/IDNo.2/HNK/TS/DEE/HD/T6/491/m
Date: 20.11.2024

Gentlemen,


Sub:- I&CADD – Application of M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda requesting for permission for lifting of quantity of 1000 Cum Gravel from SRSP Main Canal from Km 270.00 to Km 271.00 under the limits of Shapoor village Sangem Mandal, Warangal – for excavation of Gravel - Accorded Permission - Regarding.

Ref:-
1. Application of M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda DT:13.11.2024.
2. Lr.No.DEE/ISD.No.4/Nakkalagutta/223 Dt:16.11.2024
3. TO Lr No.EE/ID No.2/Wgl/DB/DEE/T6/486/M Dt:18.11.2024M to M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda .
4. M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda DD's handed over on Dt:19.11.2024
5. Lr M/s.Karunya Constructions JS. Hnk for Permission for Vehicles Dt: 19.11.2024

It is to inform that, M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda has submitted the five Demand Draft's by South Indian Bank, Warangal 1). Bearing No. 903552 Dt:19.11.2024 for Rs.133160/- towards cost of material in favour of PAO, Chintagattu, Hanumakonda, 2). Bearing No.903553 Dt:19.11.2024 for Rs.30,000/- towards Seignorage Charges 3). Bearing No. 903554 Dt:19.11.2024 Rs.24,000 towards permit fee in favour of A.D., Mines & Geology, Warangal, 4). Bearing, No.903556 Dt:19.11.2024 Rs. 600/-, in favour SMET, Telangana, and 5). Bearing No. 903555 Dt:19.11.2024 Rs.9000/- in favour of DMFT, Warangal along with undertaking duly accepting the conditions as called for by this office.

While lifting the Gravel the below conditions must be followed.

1) The extraction should be done within the permitted land of SRSP Kakatiya Main canal from Km 270.00 to Km 271.00 and should not deviated in order to avoid further any L.A. problems and if any such problems arises, M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda is responsible and liability is payable to the pattadars and other legal problems arised.
2) The permitted quantity shall be used for exclusively to raise the ground level to avoid flooding during Rain,M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda For the Construction of Kakatiya Mega Textile Park (KITEX), Shayampet Warangal to avoid flooding during Rain but not for other works. If so, the permission will be cancelled and appropriate action will be initiated against the concerned. The extraction should be carried out in Government lands only. If any Patta land is found, necessary permission may be taken from the Patta land owners.
3) It is to inform that lifting of Gravel shall be done only within the land acquired for SRSP in the above said land and excavation shall be done uniformly and up to ground level.
4) M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda should inform that, before lifting Gravel from SRSP Main Canal you should intimate to the concerned Deputy Executive Engineer, Assistant Executive Engineer and to note down the no. of loads,



Lorry Numbers and Quantity lifted and separate register shall be maintained certified by the Irrigation Department concerned.

5) While lifting & transporting there should not any damages to canal and structures etc. if so the cost will be recovered from M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda for the damages occurred.
6) During the lifting above said Gravel any undue incident occurred, concerned M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda held responsible and should not lift more than above quantity.
7) It is instructed to excavate the total quantity of 1000 Cum Gravel from SRSP Main Canal from Km 270.00 to Km 271.00 under the limits of Shapoor village Sangem Mandal, Warangal and shall be completed in 8 days i.e from 21.11.2024 to 28.11.2024

Further M/s.Karunya Constructions JS. H No.1-1-711/1/IV/401, Siddarthanagar, Fathimanagar, Kazipet Hanamkonda vide reference 5th cited has requested to issue permission for the following vehicles numbers for lifting/excavation of Gravel for a quantity of 1000.00 cum (One Thousand cubic Meters Only)from SRSP Main Canal from 270.00 to Km 271.00 under the limits of Shapoor village Sangem Mandal, Warangal

Vehicles Numbers:

| | | | | |
|---|---|---|---|---|
| TS24 TA 2066 | TS 24 TA 2665 | TS 24 TA 0824 | TG24T0824 | TS24TA2675 |
| TS 24 TA 1596 | TS24 TA 3348 | TS24 TA 2909 | TG24 T 0039 | TS24 TA 0906 |

Yours faithfully,
20/11/2024
Executive Engineer, I&CADD.,(FAC)
Irrigation Division No.2,
Nakkalagutta, Hanumakonda.

**ఇరిగేషన్ పర్మిషన్ కాపీ..**

### ఫిర్యాదుల వల్ల ప్రయోజనం ఏంటి?

మొరం తవ్వకాల నిర్వహణ ఆపివేయాలని చూసిన కారణానికి షాపుర్ గ్రామస్తులపై కాంట్రాక్టర్ ఫిర్యాదు చేయడంతో తక్షణమే గ్రామస్తులను పిలిపించిన పోలీసులు కాంట్రాక్టర్ కి మొరం తరలించేందుకు అధికారికంగా పర్మిషన్ ఉంది. ఇలా పనిని అడ్డుకోవాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పోలీసులు వారిని మరదలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా పర్మిషన్ తీసుకున్న కాంట్రాక్టర్ తీసుకున్న పరిధికి మించి అదనంగా 15 వందల క్వీబీక్ మీటర్లు ఎక్కువ తవ్వకాలు చేసి అక్రమానికి పాల్పడ్డారని, సంబంధిత అధికారి సంఘటన స్థలానికి చేరుకుని తవ్వకాలని నిర్వహణ నిలిపివేయమని ఆదేశించినప్పటికీ ఫలితం లేకపోవడంతో అదే పోలీసులకు ఇరిగేషన్ అధికారి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారని కాంట్రాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు, ఇచ్చిన పర్మిషన్ మించి ఎక్కడ తవ్వకాలు చేయడంతో పాటు మరో అమ్మకాలు చేస్తున్నారని కాంట్రాక్టర్ పై అధికారి చేసిన ఫిర్యాదులో పోలీసుల పాత్ర మారింది. పర్మిషన్ కాపీ ఉందని కాంట్రాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామస్తులను హెచ్చరించిన పోలీసులు అధికారి ఇచ్చిన ఫిర్యాదుతో కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న విషయం సస్పెన్స్ గా మారింది. కాంట్రాక్టర్ తవ్వకాల నిర్వహణ పూర్తి చేసుకున్నారు. అధికారి ఫిర్యాదు చేసి తిరిగి వెళ్ళిపోయారు. ఇప్పటివరకు పోలీసులు ఎవరిపై ఎలాంటి చర్యలకు పాల్పడలేదు. అలాంటప్పుడు ఫిర్యాదులు చేయడం వల్ల ప్రయోజనం ఏంటన్న విషయం చర్చగా మారింది.

## త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ : రంగనాథ్



**హైదరాబాద్,**నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎవరిని ఉపేక్షించేదని లేదని రంగనాథ్ తేల్చి చెప్పారు. బేగంపేటలోని ఓ హెూటల్?లో జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో అర్బన్ బయోడైవర్సిటీ అనే అంశంపై శనివరాం నిర్వహించిన జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. చెరువుల పరిరక్షణ, పునరుద్దరణ చర్యలపై ఎక్కువగా దృష్టి పెట్టామన్నారు. లోటస్ పాండ్?లో ఏకంగా ఓ వ్యక్తి ఎకరం స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే హైడ్రా అడ్డుకుందన్నారు. హైడ్రా చర్యలకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందన్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టు తీర్పులు కూడా స్పష్టంగా ఉన్నాయని రంగనాథ్ తెలిపారు. త్వరలోనే హైడ్రాకు పోలీస్ స్టేషన్ రాబోతుందని, హైడ్రాకు వచ్చే ఫిర్యాదులను వెనువెంటనే పరిశీలించి చర్యలు తీసుకోనున్నట్లు రంగనాథ్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## పొలంలో రైతుపై పులి దాడి

ఆసి ఫాబాద్ నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): ఆసి ఫాబాద్ కొమురం భీం జిల్లాలో పులి దాడులు వరుసగా కొనసాగుతున్నాయి. శుక్రవారం లక్ష్మి అనే మహిళా కూ లీపై పులి దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన ఆమెను ఆ సుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది. ఈ ఘటన మరువకముందే శనివారం ఉదయం మరో రై తుపై పులి దాడి చేసింది. సిర్పూర్ టౌన్ దుబ్బగూడ వద్ద పత్తి చేనులో పనిచేస్తున్న రౌతు సురేశ్‌పై పులి వెనుక నుం చి దాడి చేసింది. ఆ సమయంలో సురేశ్ గట్టిగా అరవడం తో పక్కనే పంట పొలాల్లో ఉన్న తోటి రైతులు అక్కడికి కే కలు వేస్తూ పరుగున రావడంతో పులి అక్కడి



నుండి అడవిలోకి పారిపోయింది. గాయపడిన రైతును వెంటనే స్థా నిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి మె రుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తీసుకెళ్లారు. వరుసగా పులి ప్రజలు, పశు సంపదపై దాడి చేస్తున్న నేపథ్యం లో అటవీ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. కాగజ్‌నగర్, సిర్పూర్ తిన్మండలంలో ఆంక్షలు వి ధించారు. ఇప్పటికే 15 గ్రామాల్లో 144 సెక్షన్ విధించా రు. పులి కదలికలపై నిఘా పెట్టేందుకు ఎక్కడికక్కడ బో నులు, కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇస్గాం, నజ్రుల్‌నగ ర్, సీతానగర్, అన్నోడ, గన్నారం, కడంబ, ఆరెగూడ, బా బునగర్ గ్రామాల పరిసరాలలో పులి సంచరిస్తోందని అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ని వసించే ప్రజలు పొలం పనులకు వెళ్లవద్దని హెచ్చరించా రు. గత నాలుగేళ్లలో ఇక్కడ పులుల సంఖ్య అనూహ్యం గా పెరిగిందని వారు అన్నారు. అందుకే ఆయా ప్రాంతా ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు. నాలుగేళ్లలో నలుగురిపై పులి దాడి చేయడంతో మృతి చెందారని అన్నారు. పంట పొలాలకు వెళ్లాలంటేనే రైతులు భయపడుతున్నారు.

# మహబూబ్ నగర్ రైతు పండుగ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**-జెండా ఊపి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



వర్ధన్నపేట/నవంబర్ 30(జర్నలిస్ట్ వార్త ): ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ బహిరంగ సభకు వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రం నుండి మహబూబ్ నగర్ బహిరంగ సభకు తరలి వెళ్తున్న వాహనాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, సన్న ధాన్యానికి క్వింటల్ కు 500 రూపాయలు బోనస్ అందజేయడంతో రైతుల మోములో వెలుగులు నిండాయని అన్నారు. అదేవిధంగా సంక్రాంతి నుండి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 7500 పెట్టుబడి సహాయం అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని త్వరలోనే నెరవేరబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్, జిల్లా నాయకులు నాంపల్లి రవి, మండల మహిళా నాయకురాలు తీగల సునీత, ఎస్సీ విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, ఎస్సీ విభాగం మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి ని దర్శించుకున్న

**కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి**



వర్ధన్నపేట/నవంబర్ 30(జర్నలిస్ట్ వార్త):హన్మకొండ జిల్లా ఐనవోలు మల్లికార్జున స్వామి ని శనివారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, కూడా, చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కుటుంబ సభ్యులు. దర్శించుకున్నారు. వీరిని దేవాలయ కార్యనిర్వాణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయంలో గతంలో నిర్మాణ దశలో ఆగిపోయిన కళ్యాణమండపం, డార్మెటరీ హాల్ నిర్మాణం పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేయించవలసినదిగా కోరారు. సానుకూలంగా స్పందించి నిర్మాణం చేయుటకు తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు పూజారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పౌర హక్కుల పై అందరూ అవగాహన కలిగి ఉండాలి




రాయపర్తి/నవంబర్ 30 (జర్నలిస్ట్ వార్త): పౌర హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల దినోత్సవం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని ఎవరి హక్కులకు భంగం కలిగించొద్దని అన్నారు. రాజ్యాంగ బద్దంగా అందరూ సమాన హక్కులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి విజేందర్, అంగన్వాడీ టీచర్ సంది యమున తదితరులు పాల్గొన్నారు.


# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తక్కలపల్లి



రాయపర్తి/నవంబర్ 30(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ నాయకులు పోలినేని శ్యాం సుందర్ రావు ఇటీవల గుండెపోటుతో మరణించగా శనివారం వారి దశ దిన కర్మ లో ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు పాల్గొని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యాం సుందర్ రావు మృతి బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కక్ర్ర సరితరవీందర్ రెడ్డి, నాగల్ల భాస్కర్, కసరబోయిన భాస్కర్, వీరమనేని సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ ధర్మ సమాజ్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో

# బోథ్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



బోథ్/నవంబర్ 30(జర్నలిస్ట్ వార్త): ధర్మసమాజ్ పార్టీ అదిలాబాద్ జిల్లా బోథ్ మండల కమిటీ ఆధ్వర్యంలోశనివారం బోథ్ తహసీల్దార్ కార్యాలయంలో మండల డిప్యూటీ తహసీల్దార్ కి పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సి ఎస్టీ ఇబీసీ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించడం జరిగింది. బోథ్ మండల డీఎస్పీ అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90% పైన పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సి, ఎస్టీ, ఇబీసీ ప్రజలు ఉన్నారు. అంటే దాదాపు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయి. నేడు వీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు. ఈ '5' సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖ: సంతోషాలతో, శాంతి, సామరస్యాలతో జీవిస్తారు.

**రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్ ఉంచుతున్నం**

1. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలి.
2. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ,ప్రాణాలను కాపాడాలి. ప్రతీ గ్రామంలో 'ఆధునిక హాస్పిటల్' నిర్మించాలి.
3. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి, వారి అర్హతలను బట్టి ఉపాధిని అందించి చేతినిండా ప్రదమైన పనిని కల్పించాలి, తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచాలి.
4. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి.
5. . అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి.

ఈ '5' పథకాలకు "పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్సీరాం" లపేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలుగా బ్రతుకుతున్న బీసీ ఏస్సీ ఎస్టీ ఇబీసీ ప్రజల జీవితాలలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మార్పుని తీసుకురావాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ '5' డిమాండ్స్ చేస్తున్నాం. ఈ 5 డిమాండ్లను పరిష్కరించడం ద్వారా మన అదిలాబాద్ జిల్లాలో కూడా 90 శాతం పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ ఏస్సీ ఎస్టీ %ం% ఇబీసీ ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయనీ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు వెంకటేష్ బోథ్ మండల, డీఎస్పీ ఉపాధ్యక్షులు కుందూరు సుధాకర్, ప్రధాన కార్యదర్శి బిక్క రమేష్, కార్యదర్శి రాథోడ్ నరేందర్ , రజక సంఘం మండల నాయకులు ఎల్ నరేష్, డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు సోలంకి సుభాష్ , కుందూరు శ్రీనివాస్,ఎమ్ఆర్పిఎస్ మండల నాయకులు నక్క రజశేఖర్, బజార్ హత్నూర్ డిఎస్పీ అధ్యక్షులు నరేష్, బి రాకేష్ ఇచ్చోడ మండల డిఎస్పి నాయకులు లక్ష్మణ్ శ్రీనివాస్ మరియు స్వామి, బిక్క రాకేష్ ,దినేష్,సంజయ్ పాల్గొన్నారు

# సమాజం పట్ల ప్రతి ఒక్కరూ.. భాధ్యతతో పనిచేయాలి

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




ఖమ్మం జిల్లా/నవంబర్30(జర్నలిస్ట్ వార్త ): సమాజం పట్ల ప్రతి ఒక్కరూ.. భాధ్యతతో పనిచేయాలనిపోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం ఖమ్మం జిల్లాకు ఎంపికై తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చెసుకొని ఖమ్మం కమిషనరేట్ కు రిపోర్ట్ చేసిన159 మంది సివిల్ ,ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లతో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిని ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యవంతులైన మీరందరూ చక్కని నిర్ణయంతో పోలీస్ శాఖ ను ఎంచుకొని సేవ చేసేందుకు పోలీస్ ఉద్యోగం చేరి తొమ్మిది నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకొని, విధుల్లో చేరుతున్న కానిస్టేబుళ్లకు ముందుగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రస్తుత పరిస్థితులలో అనేక సవాల్ పోలీసుల ముందు వున్నాయని గతంలో కంటే భిన్నంగా పోలిసింగ్ లో చాల మార్పులు వచ్చాయని అన్నారు. అందుకు అనుగుణంగా శిక్షణలో తర్ఫీదు పొంది వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్లు సమర్థవంతంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా వుండాలని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. విధినిర్వహణలో ధైర్యంగా, నీతి నిజాయితీగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ సమయంలో అలవర్చుకున్న క్రమశిక్షణను రాబోయే రోజుల్లో కూడా అనుసరించాలని సూచించారు. అప్పగించిన భాధ్యతలు ఎలాంటి ఆరోపణలు లేకుండా సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భగం కలగకుండా ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి మంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవలందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%ం%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

# గురుకులాల వసతులపై చర్చకు సిద్ధమా

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**




బోథ్ /నవంబర్ 30(జర్నలిస్ట్ వార్త): గత పది సంవత్సరాలు గురుకుల విద్యాలయాలను అంధకారంలో నేట్టి నేడు రాజకీయ పబ్బం గడుపుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ గురుకులలా బాట పట్టిందని, చంపిన వాడే సంతాప సభ పెట్టినట్టు ఆ పార్టీ వైఖరి ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి ఎద్దేవ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ప్రచారం కోసం మౌలిక వసతులు కల్పించకుండా అద్దె భవనాల్లో గురుకులాలు ప్రారంభించి చాలీచాలని వసతులతో, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది లేకుండా గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర పన్ని నేడు మోసలి కన్నీరు కార్చడం విడ్డూరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పది నెలల్లోనే గురుకులాల విద్యార్థులకు 75% మేస్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది, సకల సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను ప్రతి నియోజకవర్గానికి ఒకటి ప్రారంభిస్తూ 25 వేల మంది విద్యార్థులకు విద్యా అవకాశాలను సుగుమం చేస్తున్నామని ఇవి కానరాకుండా ఎక్కడో జరిగిన సంఘటనను బూచి చూయించి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలని టిఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక శాసనసభ్యులు నేరడిగొండ జడ్పిటిసి గా ఉన్న సమయంలో నేరేడుగొండ కేజీబీవీ లో జరిగిన సంఘటన ఏం సమాధానం చెప్తారో దమ్ముంటే తెలంగాణలో గురుకుల విద్యాసంస్థల పది సంవత్సరాల అభివృద్ధిని మా ప్రజ ప్రభుత్వం 11 నెలల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని స్థలం సమయం చెప్పి బోథ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రావలసిందిగా సవాల్ విసురుతున్నాం

# కాంగ్రెస్ విజయోత్సవాలకు దీటుగా బిజెపి నిరసన కార్యక్రమాలు..

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి..**



వర్ధన్నపేట/నవంబర్ 30(జర్నలిస్ట్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం జరుపుతున్న కార్యక్రమాలకు దీటుగా భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారెంటీలకు పేరుతో ప్రజలను నిండా ముంచిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. వారు ప్రారంభించిన పథకాల్లో ఇప్పటివరకు ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదని గ్యాస్ సబ్సిడీ పేరుతో మహిళలను మోసం చేశారని ఏ ఒక్క మహిళకు గ్యాస్ సబ్సిడీ డబ్బులు వారి అకౌంట్లో మళ్లీ జమ కావడం లేదని ఈ అంశంపై గ్యాస్ డీలర్లను కూడా సంప్రదించిన వారు కూడా మాకు ఎటువంటి సంబంధం లేదు ప్రభుత్వాన్ని సంప్రదించమని చెప్తా ఉన్నారు. అలాగే గృహ లక్ష్మీ పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం మొదట రెండు మూడు నెలలు జీరో బిల్లులు అందించి తరువాత బిల్లులు అందిస్తున్నారు. ఇలా ప్రభుత్వం అన్ని పథకాల్లో ప్రజల్ని మోసం చేసుకుంటూ పోతుంది తప్ప ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయని విధానం వల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించడంతో రేపటి నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. రుణమాఫీ పేరుతో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం కొంతమందికి రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందని మరియు వానకాలం పంట రైతు భరోసా అందించకుండా రైతులను మోసం చేసిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. మహిళలకు 2500 పెన్షన్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఆ పథకం అమలు పరచకుండా మహిళలను కూడా మోసం చేసిందని ఆసరా పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు పరచకుండా రాష్ట్ర ప్రజలందరికీ మోసం చేసిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఎన్నో హామీలను గుప్పించి ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మహేందర్ రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నిరందిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పటివరకు అటువంటి కార్యక్రమం చేపట్టలేదని మరియు ఆకేరు వాగుపై చెక్ డాం పునరుద్ధరణ శాశ్వతంగా చేపట్టకుండా తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని అదేవిధంగా వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు ఆక్రమణకు గురి అవుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిద్ర మత్తులో ఉన్నారని అందువల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు.

# కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారు

## - ఎస్సారెస్పీ కెనాల్ ఆక్రమణపై ప్రజావాణిలో ఫిర్యాదు

**- విచారణ పేరుతో నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు**

**- ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్**




పర్వతగిరి/నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులు కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారని ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఆరోపించారు. శనివారం పర్వతగిరి మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కెనాల్ స్థలం ఆక్రమణకు గురైతే అధికారులు మాత్రం నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను తనదైన శైలిలో ఆక్రమించుకుంటూ పోతుంటే, సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడానికి ముడుపులు కారణమన్న ప్రజాభిప్రాయమే నిదర్శనంగా మారుతుందన్నారు. ఇట్టి విషయమై ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేసిన దానిపై అధికారులు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కేవలం కల్లెడ గ్రామంలోనే దాదాపు 2 ఎకరాలకుపైగా ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ భూమిని కబ్జా చేశారంటే, ఇలా పట్టింపు చేయలేని విధంగా వ్యవహరిస్తున్న అధికారుల నిర్లక్ష్యానికి ఇదొక నిదర్శనం అన్నారు. అనేక గ్రామాలలో ఎస్సారెస్పీకినాలు భూమిని భూభకాసురులు స్వాధీనం చేసుకున్నారని చెప్పుకొచ్చారు. ఎస్సారెస్పీ కెనాల్ స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా, కెనాల్ రక్షణ కోసం పోసిన కట్టను ధ్వంసం చేస్తూ, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి కొంతమంది మొరం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కొంతమంది అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజల్ని దారి మళ్లిస్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఎవరైనా సామాజిక బాధ్యత కలిగిన వారు ఆక్రమణపై ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తే దబాయిస్తున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడంతో మీడియాను ఆశ్రయించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తూ, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులకు సహకరించడం అంటే ప్రభుత్వాన్ని మోసం చేయడమేనని వారు అభిప్రాయపడ్డారు. పలుమార్లు చేసిన ఫిర్యాదుల ఆధారంగా ఇటీవల డిఎల్పిఓ తోపాటు స్థానిక తహశీల్దార్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించిన విషయం తెలిసిందే అన్నారు. ఇంతవరకు దానిపై జిల్లా అధికారులు స్పందించనందున, ఎస్సారెస్పీ అధికారులు హైడ్రా తరహాలో అక్రమదారులకు, అక్రమ నిర్మాణ దారులకు నోటీసులు ఇచ్చి, మార్కింగ్ చేసి, ఆక్రమించుకున్న భూములలో ఉన్న ప్లాట్ల రాళ్లను తొలగించి, ప్రభుత్వ భూములను కాపాడాలని ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఎస్సారెస్పీ ఆక్రమణపై ఫిర్యాదు చేసిన విషయమై తక్షణమే స్పందించి, పూడ్చిన ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ను తీయించి, కెనాల్ ను పూడ్చిన వారిపై కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# డిసెంబర్1 ప్రపంచ ఎయిడ్స్ దినం

## - వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు

వరంగల్ బ్యూరో, నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): ప్రతీ సంవత్సరం డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం 2001వ, సంవత్సరం నుండి హెచ్ఐవి పరీక్షలు వరంగల్ జిల్లాలో జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 5,314 మంది ఏఆర్టి కేంద్రాలలో తమ పేరును నమోదు చేయించుకున్నారు. వీరిలో 2,332 మందికి ప్రతి నెల ఎయిడ్స్ మందులు ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 823 మందికి ప్రతి నెల 2,016 రూపాయలు ఏఆర్టి పెన్షన్ ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో ప్రతి నెల కొత్తగా సుమారు 37 హెచ్ఐవి కేసులు నమోదౌతున్నాయని పేర్కొన్నారు. ఇందులో గర్భిణీ స్త్రీలు కూడా ఉంటున్నారు. జిల్లాలో హైరిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తులు సుమారు 3,498 మంది ఉన్నారు. ఇందులో ఫిమేల్ సెక్స్ వర్కర్లు 2,269, స్వలింగ సంపర్కులు 1112, ట్రాన్స్ జెండర్స్ 117 ఇప్పటికే నమోదైనారు. వీరి కోసం ప్రత్యేకమైన స్వచ్ఛంధ సంస్థలు నడుపుతూ వారి ప్రవర్తనలో మార్పు తెలుసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఐసిటిసి కేంద్రాలు 3, 1 తల్లి నుండి హెచ్ఐవి పిల్లలకు రాకుండా చేసే కేంద్రము, ఎఫ్ఐ, ఐసిటిసి కేంద్రాలు 31, (పీహెచ్సీ-15, యుపిహెచ్సి-7, పిపిపి-5, సిబిఎస్-4), ఏఆర్టి కేంద్రం 1, లింక్ ఏఆర్టి కేంద్రాలు 2, విహాన్ కేర్ అండ్ సపోర్ట్ కేంద్రం 1, రక్త నిది కేంద్రాలు 3 పని చేస్తున్నాయని అన్నారు. 2023-24 సంవత్సరంలో 31,688 వ్యక్తులకు హెచ్ఐవి రక్త పరీక్ష చేయగా 493 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగిందన్నారు. (1.56 శాతం). గర్భిణీ స్త్రీలు 13.022 హెచ్ఐవి రక్త పరీక్ష నిర్వహించగా 7 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగిందన్నారు. (0.05 శాతం), ప్రస్తుతం ఏప్రిల్ 2024 నుంచి అక్టోబర్ వరకు 19,900. మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్షలు నిర్వహించగా 262 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారనైంది. (1.32 శాతం), గర్భిణీ స్త్రీలు 11,210 మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్ష నిర్వహించగా 3 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారనైందని తెలిపారు. (0.03 శాతం), జిల్లాలోని ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ లో డాక్టర్ల అందరికీ హెచ్ఐవి టెస్టింగ్, హెచ్ఐవి ప్రాముఖ్యతపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ సంస్థ సహాయంతో హెచ్ఆర్జీలకు 10 కేజీల బియ్యం ఇవ్వడం జరుగుతోంది. హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా స్కూల్స్, కాలేజీలలో హెచ్ఐవి, టీబి బ్లడ్ డొనేషన్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.

# మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి

## - సీపీఐ(ఎం) నాయకులు కాడబోయిన లింగయ్య



**ఐనవోలు, నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):** దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తోందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. శనివారం సిపిఎం పార్టీ మహాసభ 2,3 తేదీల్లో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని ఐనవోలు మండలం వెంకటపురం గ్రామంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, రాజకీయ పబ్బం గడుపుకుంటోందని, హిందూ దేశంగా మార్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. బీజేపీ ప్రమాదాన్ని ప్రజలు పసి గట్టాల్సిన అవసరముందని చెప్పారు. దేశంలో బీజేపీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తూట్లు పొడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అదానీ, కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందని విమర్శించారు. అంబేద్కర్ ని ఒకపక్క పొగుడుతూనే మరోవైపు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒకలా, ఇతర రాష్ట్రాల్లో మరోలా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఫార్మాసిటీ కోసం రైతుల భూములు లాక్కుంటూ కేసులు నమోదు చేస్తోందన్నారు. మండలంలో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. అదేదారిలో ఈ ప్రభుత్వం నడుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి, గ్రామ కార్యదర్శులు దీకొండ ఉప్పలయ్య, గబ్బెట రామ్ కుమార్, మడిగే నాగరాజు, బొమ్మ కంటి యాకయ్య, రాయపురం కొమురయ్య, లెంకల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






వరంగల్ బ్యూరో, నవంబర్, 30(జర్నలిస్ట్ వార్త):దవరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల( ఈవీఎం)లను భద్రపరిచిన గోదాములను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఇంచార్జి ఆదనవు కలెక్టర్ విజయలక్ష్మి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ వివరాలు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో తహశీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్

## - కుటుంబ సభ్యులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు






వరంగల్ బ్యూరో, నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి శనివారం వరంగల్ భద్రకాళీ దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కుడా చైర్మన్ కి ఆలయ ఈ.ఓ కె. శేషుభారతి, అర్చకులు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదములు అందజేశారు.

# పేదలకు సేవ చేసేందుకే న్యాయవాది వృత్తిలోకి

## - ఆరెల్లి మల్లేష్ మాదిగ అడ్వకేట్




బోథ్ / నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): పేద వర్గాల ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో న్యాయవాది వృత్తిలోకి వచ్చినట్లు అడ్వకేట్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో 3 సంవత్సరాలు ప్రాక్టీస్ పూర్తి చేసుకుని స్థానిక బోథ్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావు దేశ్ పాండే,సహ న్యాయవాదుల సమక్షంలో మెంబర్షిప్ తీసుకున్నారు. స్వేచ్ఛ, సమన్యాయం, ప్రాథమిక హక్కులను కాపాడే విధంగా ప్రజాస్వామ్య యుతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆ దిశగా ప్రతి పౌరుడు బాధ్యతయుతంగా చట్టాలపైన అవగాహన కలిగి ఉన్నడాలని కోరారు. చట్టాలపై చైతన్యం, పరిజ్ఞానం రావాలన్నారు. 30 సంవత్సరాల సామాజిక సమ పంపిణీ, హక్కుల ఉద్యమం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పనిచేసిన అనుభవంతో, పేద అణగారిన వర్గాలకు చెందిన ప్రజల పక్షాన మరింత సేవ చేయాలనే సంకల్పంతో అడ్వకేట్ వృత్తిలోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు.

# విభజన సమస్యలు.. ఏపీ, తెలంగాణ అధికారుల భేటి



**హైదరాబాద్,** నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర విభజన సమస్యలు, పరిష్కారంపై సోమవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నీరబ్‌కుమార్ ప్రసాద్, శాంతికుమారి ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది.

విజయవాడ వేదికగా జరిగే ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన పెండింగ్, ద్వైపాక్షిక అంశాలపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించనున్నారు.ఇంధన శాఖ, ఆర్థిక శాఖ, కన్జ్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ సివిల్ స్లపస్, కార్మిక, ఫ్యాక్టరీల శాఖ, రెవెన్యూ, ఎ-క్సైజ్, హోంశాఖ అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు.ఏపీ, తెలంగాణకు చెందిన సుమారు 20 మంది ఐఏఎస్, 4 ఐపీఎస్ అధికారులు, సెక్రటేరియట్ అధికారులు సమావేశంలో పాల్గొననున్నారు.

# పౌర హక్కుల దినోత్సవం


**- కార్యదర్శి అధ్యక్షతన సమావేశం**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహశీల్దార్, నాయకులు**



వర్ధన్నపేట, నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం బండౌతపురం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట తహశీల్దార్ విజయ్ సాగర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీల కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రచించి, రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందన్నారు. అందువల్ల గ్రామంలో ఉన్న దళిత, గిరిజనులు విద్యా, వైద్య తదితర అంశాలపై, సంక్షేమ పథకాల విషయంలో ముందు వరసలో నిలబడి వాటిని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, సోషల్ వెల్ఫేర్ ఎస్ డబ్ల్యూ, అంబేద్కర్ సంఘం వివేకానంద మాదిగ, జనగామ చంద్రమౌళి మాదిగ, కారోబార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను
# తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలి
### -ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ



బోథ్ / నవంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):
ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. శనివారం బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీ 1965 సం మొదటి నుండి అనుకూలంగా ఉంటూ అనేక కమిషన్లు వేసి ఆ నివేదికలకు బాధ్యతగా నాడు కేంద్రంలో, మరియు రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు నిండు శాసనసభలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపుతూ ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇస్తూ.. గత ఎన్నికల్లో చేవెళ్ల డిక్లరేషన్ లో కూడా వర్గీకరణను మొదటి అంశంగా చేర్చి హామీ ఇవ్వడం జరిగింధన్నారు. ఈ సంవత్సరం సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటి తేదీన ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలకు అధికారాన్ని కల్పిస్తూ ఇచ్చిన తీర్పును.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాట్లాడుతూ వర్గీకరణను తీర్పును స్వాగతిస్తూ దేశంలోనే మొదటి వర్గీకరణ చేసే రాష్ట్రంగా మనదే ఉంటదని, ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు చేసే విధంగా ఆర్డినెన్స్ తీసుకొస్తామని ప్రకటించి.సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ విధానాలకు నిర్ణయాలకు ముఖ్యమంత్రి ప్రకటనకు విరుద్ధంగా, అన్ని రాజకీయ పార్టీలు పౌర సమాజం ప్రజా సంఘాలు ముక్తకంఠంతో ఏకీభవించిన వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాల సామాజిక వర్గానికి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, వినోద్, నాగరాజు కాంగ్రెస్ పార్టీ ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదు అలాంటి వారిని ఎందుకు పార్టీ నుండి బహిష్కరించడం లేదు?సమాధానం చెప్పాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేస్తున్నాం.. ఒకవైపు అంబేద్కర్ వారసులం అంటూ ఆయన సూచించిన సామాజిక న్యాయానికి తుట్లు పొడుస్తూ.. తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల పదవుల కోసం అమాయకమైనటువంటి నిరుపేద మాలలకు వెన్నుపోటు పొడుస్తున్న వారిని సమాజం కూడా గమనిస్తుందని సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ మండల అధ్యక్షులు గోధుమలె అనిల్ మాదిగ.సంజీవ్, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బిజెపి జిల్లా కార్యదర్శి
# జడ సతీష్ జన్మదిన వేడుకలు
### -హాజరైన మాజీ ఎమ్మెల్యే, నాయకులు





వర్ధన్నపేట/నవంబర్30(జర్నలిస్ట్ వార్త):
ఘనంగా బిజెపి జిల్లా కార్యదర్శి జడ సతీష్ జన్మదిన వేడుకలు జరిగాయి శనివారం వర్ధన్నపేట నియోజకవర్గం బిజెపి సమావేశంలో సతీష్ జన్మదినం వేడుకలు బి జె పి నాయకుల, కార్యకర్తల మధ్య అంగరంగ వైభావంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే లు వన్నాల శ్రీరాములు, తక్కలపల్లి రాజేశ్వరరావు, వర్ధన్నపే మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నియోజకవర్గ నాయకుల శాలువా కప్పి ఘంగా సత్కరించారు. అనంతరం కేకు కట్ చేసిమిఠాయి పంపిని చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జడ సతీష్ చిన్నతనం నుండి ఆర్ఎస్ఎస్ శాఖలో చేరి బిజెపి పార్టీ కోసం తన వంతు కృషి చేయడంతో జిల్లా కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టాడన్నారు. ఇంకా తన జీవితంలో ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

### మధ్యాహ్నం భోజన కార్మికులకి
# నెల వేతనాలు అందించాలి
-విద్యార్థులకు సరైన భోజనం వసతి కల్పించాలి
-విద్యాసంస్థల బంద్ విజయవంతం
-డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్



తల్లాడ /నవంబర్ 30(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం లో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలోచేపట్టిన బంద్ జయప్రదం మైందని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్ అన్నారు.శనివారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న భోజన పథకాలలో నిధులు పెంచాలని విద్యార్థులకు సరైన భోజనం వసతి ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రతినెల జీతాలు ఇవ్వాలన్నారు.భోజనం సరిగా లేక విద్యార్థులు మరణించిన సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవని సూచించారు. మధ్యాహ్నం భోజన కార్మికులకి నెల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు పిడిఎస్ యూ నాయకులు గాజుల శశి కుమార్, బొడ్డు చరణ్ కొమ్మ గిరి గోపి ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ ఉపేందర్ రవి తదితరులు పాల్గొన్నారు

### పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయడంలో
# ఎల్వీ ప్రసాద్ ఎప్పుడూ ముందంజ
### -సిరిగాదె వెంకటరమణ



బోథ్ / నవంబర్ 30( జర్నలిస్ట్ వార్త):
పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేయడంలో ఎల్వీ ప్రసాద్ ప్రాథమిక నేత్ర వైద్య కేంద్రం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని ఎల్వీ ప్రసాద్ ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సిరిగాదే వెంకటరమణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఎల్వీ ప్రసాద్ విజన్ సెంటర్ లో 19 వ వార్షికోత్సవాన్ని కంటి పరీక్షలు చేయించుకున్న పలువురితో కేక్ కట్ చేసి మిఠాయి పంపిని చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నవంబర్ 30 2005లో బోథ్ పట్టణంలో ఎల్వీ ప్రసాద్ ప్రాథమిక నేత్ర వైద్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని విజయవంతంగా 19 సంవత్సరాలు పూర్తి చేసుకుని 20 వసంతంలోకి అడుగుపెడుతున్నామన్నారు. ఇప్పటివరకు 42 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశామన్నారు. 15000 మందికి ప్రాథమిక చికిత్స చేసి అద్దాల పై అవగాహన కల్పించామని, 13000 మంది పేషెంట్లకు కంటి అద్దాలు ఇచ్చామన్నారు. అవసరాన్ని బట్టి ఐదు వేల మంది పేషెంట్లకు ఆదిలాబాద్ లోని శేషన్న చెన్నవార్ ఐ ఆసుపత్రికి రిఫర్ చేశామని అలాగే 2000 మంది పేషెంట్లకు కంటి సర్జరీ చేయించామని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో ఉందని ఏలాంటి కంటి పరీక్షల కైనా అక్కడ వైద్యం చేయబడుతుందన్నారు. ఇప్పుడు వచ్చిన కొత్త టెక్నాలజీ తో పేషంట్ల సమస్యను ఫోటో తీసి టెలి కన్సల్టేషన్ విధానంలో హైదరాబాదులో ఉన్న ప్రముఖ వైద్యులకు పంపడం జరుగుతుందని పేషెంట్ల సమస్యలను గుర్తించి ఆన్లైన్లోనే ప్రిస్క్రిప్షన్ ఇస్తారని ఆ ప్రిస్క్రిప్షన్ సహాయంతో టెక్నీషియన్లు పేషెంట్లకు సలహాలు ఇస్తారని తెలిపారు.ప్రస్తుత జీవన విధానంలో 40 సంవత్సరాలు దాటిన వారికి షుగర్ బీపీ లాంటి వ్యాధులు వస్తున్నందున అందరూ కూడా ప్రత్యేకంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎల్వీ ప్రసాద్ అన్ని ఆర్గనైజేషన్లతో, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తుందని ఉచితంగా నేత్ర పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. ఇప్పటికే 0-15 సంవత్సరాల విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ మధ్యనే మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని ఇకముందు కూడా ఏలాంటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్లు కృష్ణ, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రమేష్ రెడ్డి, రమణ గౌడ్, సందీప్ సంతోష్ భోజరెడ్డి, బాలు తిరుమల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ వామపక్ష విద్యార్థి సంఘాల
# బంద్ పిలుపు విజయవంతం
### -ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మున్సిఫ్



బోథ్ / నవంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ పిలుపు మేరకు ఆదిలాబాద్ బోథ్ మండల ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో బంద్ విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో రెసిడెన్షియల్, హాస్టల్లో నాణ్యమైన ఆహారం సరిగా లేకపోవడం వల్ల గత కొన్ని రోజుల నుండి విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ఘటనలు తరచూ వస్తున్నాయి అలాగే కొన్ని రోజుల క్రితం ఒక విద్యార్థి చనిపోవడం కూడా చాలా బాధాకరమైన విషయం దీనిని నిరసిస్తూ బంద్‌కు పిలుపునిచ్చారు. మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం అందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నా వారి విన్నపాలు ఫలించడం లేదు. విద్యార్థుల హక్కులను పరిరక్షించడంతోపాటు వారికి అందాల్సిన ప్రాథమిక సౌకర్యాలు అందేలా ఎఐఎస్ఎఫ్ ఈ ఆందోళన చేపట్టింది. బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుండి అధిక మద్దతు లభించింది,బోథ్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయి. ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించాలని, ఆందోళనల పరిష్కారానికి అధికారులు, ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ కోరుతోంది. ఏఐఎస్ఎఫ్ నిరంతరం విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూనే ఉంటాం, వారి నిర్లక్ష్యానికి అధికారులను మరియు ప్రభుత్వాలను బాధ్యులను చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మున్సిఫ్, ప్రేమ్,శ్రీకాంత్,సంతోష్, రాంప్రసాద్,ప్రకాష్,వినేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపాలన విజయోత్సవాల
# నిర్వహణపై సన్నాహక సమావేశం
- జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





వరంగల్ బ్యూరో, డిసెంబర్ 30,(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి లతో కలిసి కలెక్టర్ అధికారులతో డిసెంబర్ 1వ, తేదీ నుండి 9వ, తేది వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి, రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను, జంక్షన్లను విద్యుద్ధీకరించాలని అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డిసెంబర్ 1న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీలు, క్రీడల శాఖ ద్వారా 2కె రన్, డిసెంబర్ 2న ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు, డిసెంబర్ 3న జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట, మునిసిపాలిటీలలో అర్బన్ డే ఘనంగా నిర్వహిస్తూ, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం, ఆరోగ్య శిబరాలు, గార్బేజ్ వల్నేరబుల్ పాయింట్స్ వద్ద రంగోలి, కార్మికులకు పిపిఈ కిట్లు పంపిణీ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, డిసెంబర్ 4న అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ వాక్, డిసెంబర్ 5న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ లను ప్రారంభించి,మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలి, డిసెంబర్ 6న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిపిఓ కల్పన, డివైఎస్ఓ సత్యవాణి, అదనపు కమిషనర్ జోనా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వంట మాస్టర్
# ప్రాణాలు తీసిన హంతకుడు
- పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన మృతుని భార్య
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

పర్వతగిరి, నవంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో శనివారం ఓ హంతకుడు వంట మనిషి ప్రాణాలు తీసిన ఘటన చోటు చేసుకుంది చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోర్కాటీ చేరాలు 50 సం: అనే వ్యక్తి అన్నారం లోని సుల్తానా హోటల్లో వంట మాస్టర్ గా పనిచేస్తున్నారు. ఆయన పని చేస్తున్న హోటల్ ముందు పడుకొని ఉన్నారు. ఈ క్రమంలో ఆ చోటుకి నిందితుడు బానోతు వెంకన్న చేరుకుని హోటల్ షట్టర్ కొడుతుండగా చేరాలు అలా ఎందుకు కొడుతున్నావని ప్రశ్నించిన పాపానికి హంతకుడు భానోతు వెంకన్న కర్రతో మృతుని తలపై బలంగా కొట్టి గాయపరిచారు. తిరిగి మళ్లీ తన ఆటోలో ఎక్కించుకొని అన్నారంలోని కెనరా బ్యాంక్ వద్దకు తీసుకెళ్లి మరోసారి కొట్టగా రక్త స్రావంతో చేరాలు అక్కడికక్కడే చనిపోయారని తెలిపారు. ఇట్టి విషయమై మృతుని భార్య గోర్కాటి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


# పుష్ప టికెట్ రేట్ల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'పుష్ప2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుష్ప 2 టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.


డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్లలో, మల్టీఫ్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది.డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీఫ్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్లలో రూ.105, మల్టీఫ్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది. డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్లలో రూ.20 మల్టీఫ్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దాదాపు 18 రోజులు ఈ పెంచిన రేట్లు అమలులో ఉండనున్నట్లు వెల్లడించింది. ఇక తెలంగాణ అడ్వాన్స్‌కు బుకింగ్‌కు సంబంధించి నేడు సాయంత్రం 4.56 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.

# రామ్‌చరణ్ సినిమాలో మీర్జాపూర్ మున్నాభయ్యా




గ్లోబర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈ ప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కర్ణాటకలో షూటింగ్ ప్రారంభించింది. అయితే ఈ సినిమాలో మీర్జాపూర్ వెబ్ సిరీస్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు సనా 'ఆర్‌సీ16'లో మున్నా భయ్యా నటించబోతున్నాడు అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో మున్నా భయ్య పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దివ్యేందు. దీంతో 'ఆర్‌సీ16' సినిమాకు అతడు ప్లస్ అవుతాడని చిత్రబృందం భావించినట్లు ఉంది. మరోవైపు ఈ సినిమాలో చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించనుండగా.. రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు.

# వీరమల్లులో పవన్ బిజీబిజీ



ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు . పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఓటీటీలోకి మట్కా

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.







# వెంకటేష్ 'గోదారి' సాంగ్.. వింటేజ్ రమణ గోగుల ఈజ్ బ్యాక్!

టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'సంక్రాంతి వస్తున్నాం'. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది సంక్రాంతికి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తి కాగా.. త్వరలో మేకర్స్ విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు.అయితే ఇప్పటికే వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన ఎఫ్-2, ఎఫ్-3 సినిమాలు మంచి హిట్ అయ్యాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి వారిద్దరి కాంబినేషన్ లో సంక్రాంతికి వస్తున్నాం మూవీ రూపొందుతుండడంతో అంతా మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఇది కూడా హిట్ అవ్వుద్దని ఆశిస్తున్నారు. ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. పోస్టర్స్ క్రేజీగా ఉండి అందరినీ ఆకట్టుకున్నాయి. అయితే రీసెంట్ గా సాలిడ్ అప్డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంక్రాంతి వస్తున్నాం మూవీ ఫస్ట్ సింగిల్ గా గోదారి గట్టు అనే పాటను రిలీజ్ చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. ఓ పోస్టర్ ద్వారా వెల్లడించగా.. ఆ సాంగ్ ను సీనియర్ సింగర్ రమణ గోగుల పాడడం విశేషం. లాంగ్ గ్యాప్ తర్వాత ఆయన.. వెంకటేష్ మూవీకి సాంగ్ పాడుతున్నారు. ఆయనతోపాటు మధుప్రియ గొంతు కలిపారు. భీమ్స్ సిసిరోలియా మ్యూజిక్ అందిస్తుండగా.. శనివారం సాయంత్రం మేకర్స్ ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. గోదారి గట్టు మీద రామ సిలకవే ఓ గోరింటాకెట్టుకున్న సందమామవే.. మోస్ట్ బెస్ట్ మెలోడీ అంటూ ట్వీట్ చేశారు. అయితే సాంగ్ అదిరిపోయే ర్యాప్ తో స్టార్ట్ అయింది. గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ బ్యూటిఫుల్ లిరిక్స్ తో సాగుతున్న ప్రోమో అదిరిపోయేలా ఉంది. విజువల్స్ నేచురల్ గా ఉంటూనే అద్భుతంగా ఉన్నాయి. వెంకటేష్ తో పాటు హీరోయిన్ మీనాక్షి చౌదరి సాంగ్ లో కనిపించారు. సినిమాలో భార్యాభర్తలుగా నటిస్తున్న వారిద్దరూ క్యూట్ స్టెప్స్ తో అలరించారు. భీమ్స్ సిసరోలియో తన బాణీలతో అదరగొట్టారు. సింగర్ రమణ గోగుల ఎవర్ గ్రీన్ వాయిస్ తో మెప్పించారు. ఓవరాల్ గా లిరికల్ ప్రోమో సూపర్ గా ఉందని నెటిజన్లు చెబుతున్నారు. వెయిటింగ్ ఫర్ సాంగ్ అని అంటున్నారు. డిసెంబర్ 3న ఫుల్ సాంగ్ రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

# లైగర్ ఎఫెక్ట్... నాన్న ఇక చాలు నీ సలహాలు

బాలీవుడ్ స్టార్ చుంకీ పాండే వారసురాలు అనన్య పాండే ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుస సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే ఇప్పటి వరకు ఆమెకు కమర్షియల్ బ్రేక్ దక్కలేదు. ముఖ్యంగా అనన్య చాలా ఆశలు పెట్టుకుని నటించిన 'లైగర్' సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణమైన ఫలితాన్ని చవిచూసింది. విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆ సినిమా రూపొందిన విషయం తెల్సిందే. కరణ్ జోహార్ హిందీలో సినిమాను విడుదల చేయడం జరిగింది. అంతే కాకుండా సినిమా నిర్మాణంలో ఆయన భాగస్వామిగానూ వ్యవహరించారు. అయినా లైగర్ ఫలితం ఏంటో తెలిసిందే. అనన్య పాండే లైగర్ సినిమా చేయడం పట్ల చాలా ఫీల్ అవుతున్నట్లుగా తెలుస్తోంది. ఆ సినిమా కథను తన వద్దకు తీసుకు వచ్చిన తండ్రి చుంకీ పాండే పై ఇంకా ఆమెకు కోపంగానే ఉందని తెలుస్తోంది. ఇటీవల తండ్రి చుంకీ పాండేతో కలిసి ఒక టాక్ షోలో అనన్య పాండే పాల్గొంది. ఆ సమయంలో ఆమెకు చుంకీ పాండే కథల ఎంపిక విషయంలో జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు. దానికి వెంటనే అనన్య కలిపించుకుని నా సినిమాల స్క్రిప్ట్ ఎంపిక విషయంలో జోక్యం చేసుకోవద్దు అంటూ గట్టిగానే చెప్పిందట. గతంలోనే నువ్వు నాకు స్క్రిప్ట్ విషయంలో సలహాలు ఇవ్వకూడదు అని చెప్పాను కదా అంది. లైగర్ సినిమా స్క్రిప్ట్ విషయంలో నువ్వు నాకు ఇచ్చిన సలహాలు వర్కౌట్ కాలేదు. అందుకే అప్పుడే నాకు ఎలాంటి సలహాలు ఇవ్వకూడదని చెప్పాను. తండ్రి స్క్రిప్ట్ ఎంపిక విషయంలో ఇచ్చిన సలహా కారణంగానే లైగర్ సినిమాను అనన్య పాండే ఎంపిక చేసుకుందట. పైగా కరణ్ జోహార్ సైతం ఆమెకు ఈ సినిమాను రిఫర్ చేయడం జరిగింది. కెరీర్ ఆరంభంలో సినిమాలు లేకుండా ఉన్న సమయంలో వచ్చిన పెద్ద ఆఫర్ లైగర్. ఆ సినిమా హిట్ అయ్యి ఉంటే పాన్ ఇండియా స్థాయిలో అనన్య పాండే కి మంచి గుర్తింపు దక్కి ఉండేది, తద్వారా వరుసగా సినిమాలు వచ్చేవి. కానీ లైగర్ బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది.అనన్య పాండే లైగర్ సినిమా విషయంలో చాలా బాధ పడుతుందని తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలతో తెలిసిందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక నటుడు లేదా నటి తమ కెరీర్‌లో కొన్ని సినిమాలను ఎందుకు చేశామా అని అనుకుంటారు. అనన్య పాండే కెరీర్‌లో లైగర్ సినిమా ఆమెకు అలాంటి అభిప్రాయంను మిగిల్చింది అనే టాక్ వినిపిస్తుంది. లైగర్ సినిమా ఫ్లాప్‌తో బాలీవుడ్‌లోనూ ఈమెకు రావాల్సిన ఆఫర్లు రాలేదు, సౌత్‌లోనూ సినిమా ఛాన్స్‌లు పెద్దగా కనిపించడం లేదు. దాంతో వచ్చిన చిన్న సినిమా ఆఫర్లను సద్వినియోగం చేసుకుని స్టార్ హీరోయిన్‌గా నిలవాలని ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తోంది.

